W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



20-4-2026

వరంగల్



## తెలంగాణలో బీజేపీకి ఓటు అడిగే హక్కే లేదు

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో బీజేపీ కూటమి తీసుకొస్తున్న బిల్లులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఎంపీలకు ముందస్తు సమాచారం లేకుండా, సరైన చర్చకు అవకాశం ఇవ్వకుండా హడావిడిగా ప్రవేశపెట్టడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని మండిపడ్డారు.




## సనాతన ధర్మం కోసం హిందువులంతా ఐక్యం కావాలి

జమదగ్ని హిందూ ధర్మ సమ్మేళన సమితి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ 28వ డివిజన్ లోని 900 ఏళ్ల చరిత్ర గల దుర్గేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన హిందూ మత సమ్మేళన కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు ఆనందాన్ని వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమానికి హిందూ సమాజానికి చెందిన ప్రముఖులు, భక్తులు, యువత, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరాల పై గీసుగొండ పోలీసులు దాడి చేశారు. ఆదివారం కొమ్మాల గ్రామ శివారులో నిర్వహించిన సంయుక్త దాడిలో నలుగురిని అరెస్ట్ చేయగా మరో ఇద్దరు పరారైయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు గీసుగొండ పోలీసులు, వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి కడారి రాజు వ్యవసాయ భూమిలో నడుస్తున్న పేకాట స్థావరం పై అకస్మిక దాడి చేశారు.






# శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో స్వయం వ్యక్తమై దర్శింపవచ్చిన భక్తుల పాలిట కోరిన కోర్కెలకు కొంగు బంగారమై పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో తేదీ 19-04-202 ఆదివారం నుండి 30-04-2026 గురువారం వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు 19-04-2026 ఆదివారం అంకురార్పణ జరిగింది. ఉదయం 4 00 గంటలకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట ఆలయ అర్చకులు అమ్మవారికి ఉత్సవాంగీకార ప్రార్థన జరిపారు. అనుజ్ఞ లభించిన వెంటనే అమ్మవారికి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు.

02
FOLLOW: @ANNTELUGU
20-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

### ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం

## చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలోని ఎం కె ఫౌండేషన్ చైర్మన్ కందిమల్ల మహేష్ వారి ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ తూర్పు కోట ప్రాంతంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప విషయం అని, ముఖ్యంగా కంటి ఆరోగ్యం పట్ల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను ఎర్రబెల్లి వినీత్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

### ఇ.వి సతీష్ కుమార్ దశదిన కర్మ కార్యక్రమంలో

# పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

## నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు ఇనగాల

**మహా వరంగల్ బ్యూరో:** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి శ్రీనివాస్ రావు సోదరులు, తెలుగు యువత నాయకులు దివంగత ఇ.వి సతీష్ కుమార్ దశదిన కర్మ కార్యక్రమంలో హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య , టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , ఎమ్మెల్యే కె ఆర్. నాగరాజు , మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు పాల్గొని సతీష్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# కులగణనలో గంగపుత్ర (బెస్త) కులాన్ని గుర్తించాలి

## ఎమ్మెల్యే నాయిని కి వినతి పత్రం అందజేత



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ ఉమ్మడి జిల్లా తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు పాక ఓం ప్రకాష్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాక వెంకటేశ్వర్లు,మహిళా అధ్యక్షులు తులసి కళ్యాణి, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, కల్లూరి పవన్ , రఘు లు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని ఆదివారం కలిసి గంగపుత్రులకు జరుగుతున్న అన్యాయం పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం వివిధ పత్రికల్లో కులగణనకు సంబంధించిన, కులాల వారీగా జనాభా వివరాలను ప్రచురించడం జరిగిందని ఇందులో తెలంగాణలో సంప్రదాయ చేపల వృత్తిదారులైన గంగపుత్ర, బెస్త, గూండ్ల కులాలను విస్మరించడం ఆంధ్రప్రదేశ్ కు చెందిన అగ్నికులక్షత్రియులను పేర్కొనడం పై తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేయడం జరిగింది. ఇందులో ప్రధాన కులాలను విస్మరించడమేనని తెలియజేస్తూ వెంటనే ప్రభుత్వ కులగణన నివేదిక ప్రకారం గంగపుత్ర, బెస్త, గూండ్ల వాస్తవ జనాభా సమాచారాన్ని విడుదల చేయాలని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించాలని, వెంటనే సవరణలు చేపట్టి తమకులానికి సరైన సంఖ్యను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం పశ్చిమ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తగిన చర్యలు చేపడుతామని సి ఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సార్గు శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

## పాల్గొన్న మాజీ స్పీకర్, ఎమ్మెల్యే, ప్రముఖ న్యాయవాదులు





**మహా వరంగల్ బ్యూరో:** కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో స్వయం వ్యక్తమై దర్శింపవచ్చిన భక్తుల పాలిట కోరిన కోర్కెలకు కొంగు బంగారమై పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో తేదీ 19-04-202 ఆదివారం నుండి 30-04-2026 గురువారం వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు 19-04-2026 ఆదివారం అంకురార్పణ జరిగింది. ఉదయం 4 00 గంటలకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట ఆలయ అర్చకులు అమ్మవారికి ఉత్సవాంగికార ప్రార్థన జరిపారు. అనుజ్ఞ లభించిన వెంటనే అమ్మవారికి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ రోజు కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, నాంది, ఇడాహవాచనం, బ్రహ్మకూర్చహటరీమం, పంచగవ్య ప్రాశన, ఋత్విగ్వరణం, మధుపర్కవిధి జరిపి వాస్తుయాగం, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, ధ్వజాధివాస కార్యక్రమాలు నిర్వహించి ఉదయం గణవతి సేవను, సాయంకాలం శ్రీ సుబ్రహ్మణ్య సేవ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. ఈ బ్రహ్మోత్సవాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఎండపొడ లేకుండా నీడనిచ్చే విధంగా శాశ్వత ప్రాతిపదిక పై భక్తుల సౌకర్యార్థం తెలంగాణా శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి 10 లక్షల విరాళంతో నిర్మాణం జరిపిన జర్మన్ పెండాల్స్ రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. అనంతరం దేవాలయ ధర్మకర్తల మండలి కార్యాలయాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. తదనంతరం ప్రతిసరబంధం, ఉదకశాంతి నిర్వహించి రక్షోఘ్న హోమం అనంతరం బ్రహ్మోత్సవ అంకురార్పణ జరిపి సాయంతన పూజ నిర్వహించడంతో కార్యక్రమం పూర్తయింది. ఆదివారం అంకురార్పణ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. తెలంగాణా తొలి సభాపతి శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, తెలుగు విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ త్రిమూర్తుల గౌరిశంకర్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ఆదివారం కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు వందలాదిగా చొల్లేది కృష్ణమాచారి నేతృత్వంలో మేళతాళాలతో పట్టుచీరలు, పూజాద్రవ్యాలు అమ్మవారికి విశ్వబ్రాహ్మణ మహిళా సమాజం పెద్ద ఎత్తున తరలివచ్చి సమర్పించి పూజాదికాలు నిర్వహింపజేశారు. గణపతి సేవను వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘం ప్రముఖులలో పెందోట సురేష్కుమార్, డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్, బండ్లోజు నర్సింహాచారి, శ్రీరామోజు నాగసోమేశ్వర్, మండలోజు జగన్, బొజ్జా రవీందర్ రావు, కొక్కొండ రాజేంద్రప్రసాద్, సిద్దోజు వీరన్న, గజ్జెల వీరన్న, వీణవంక సదానందం, సురేందర్, రాంబాబు, గుగ్గిళ్ళ శశిరేఖ, చెంగెల్లి హేమలత, భారతి, బెజ్జంకి పూర్ణాచారి, రాధాకృష్ణ, శ్రీనివాసచారి, సదాశివుడు, అద్దంకి నాగేశ్వర్రావు, హైకోర్టు న్యాయవాదులు పెందోట శ్రీనివాస చారి, మదుపు సత్యనారాయణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మిరామాచారి, రాష్ట్ర నాయకులు యశోద, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం సుబ్రహ్మణ్య సేవ ప్రముఖ న్యాయవాది మాతంగి రమేష్-డాక్టర్ కృష్ణవేణి దంపతులు గోవిందు నాగరాజు శ్యామల దంపతులు సౌజన్యంతో మాదిగ కులస్తులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, పెండాల్స్, చల్లటి త్రాగునీరు, మజ్జిగ, ఉచిత ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్ల ప్రగతిని ఆలయ కార్యనిర్వహణాధికారి అసిస్టెంట్ కమీషనర్ రామల సునీత పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. వేలాదిగా అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులకు ధర్మకర్తలు తగు ఏర్పాట్లు చేశారు. నేడు ఉదయం 11 00 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమంతో 10 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతాయని యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.





FOLLOW: @ANNTELUGU
20-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు



## కొరివి పరమేష్‌ను సన్మానించిన పీసీసీ అధ్యక్షుడు

**మహా వరంగల్ బ్యూరో:** ఏఐసిసి అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిఫ్ ఇన్చార్జ్ మణిశర్మ,రోహిణి జైస్వాల్ సూచన మేరకు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివశరణ్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఇన్చార్జిలు మనోజ్ , హరి ప్రసాద్, శ్యామిలీ, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో కిసాన్ న్యాయ సత్యగ్రహ దీక్ష కు అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా పోచమ్మ మైదానంలో 10రోజులు దీక్ష దేశంలో మొదటి స్థానంలో నిలిపిన వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్ ను అలాగే టీం సభ్యులను అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిప్, తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివశరణ్ రెడ్డి హైదరాబాద్ లో ఘనంగా సన్మానించారు.



## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరాల పై గీసుగొండ పోలీసులు దాడి చేశారు. ఆదివారం కొమ్మాల గ్రామ శివారులో నిర్వహించిన సంయుక్త దాడిలో నలుగురిని అరెస్ట్ చేయగా మరో ఇద్దరు పరారైయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు గీసుగొండ పోలీసులు, వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి కడారి రాజు వ్యవసాయ భూమిలో నడుస్తున్న పేకాట స్థావరం పై అకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకోగా, ఇద్దరు అక్కడి నుంచి పరారయ్యారు. అరెస్ట్ చేసిన వారిలో కడారి రాజు, దునికె కొమురయ్య, బసికె ప్రభాకర్, లకావత్ గణేష్ ఉన్నారు. పరారీలో వాంకుడోత్ రాజు, పల్లె నరేష్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దాడి సందర్భంగా నిందితుల వద్ద నుంచి 5 సెల్‌ఫోన్లు, 4 మోటార్ సైకిళ్లు, రూ. 4,840 నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు గీసుకొండ ఇన్స్పెక్టర్ డి విశ్వేశ్వర్ తెలిపారు. పేకాట, బెట్టింగ్, జూదం వంటి కార్యకలాపాల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ డి విశ్వేశ్వర్ హెచ్చరించారు.



# సనాతన ధర్మం కోసం హిందువులంతా ఐక్యం కావాలి

### జమదగ్ని హిందూ ధర్మ సమ్మేళనం విజయవంతం

### కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షులు గందె గోవిందరాజులు





**మహా వరంగల్ బ్యూరో:** జమదగ్ని హిందూ ధర్మ సమ్మేళన సమితి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ 28వ డివిజన్ లోని 900 ఏళ్ల చరిత్ర గల దుర్గేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన హిందూ మత సమ్మేళన కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమానికి హిందూ సమాజానికి చెందిన ప్రముఖులు, భక్తులు, యువత, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హిందూ మతం విశ్వంలోనే అతి ప్రాచీనమైనది. శాంతి, సహనం, సనాతన విలువలకు ప్రతీక అని కొనియాడారు. హిందూ ధర్మం మనుషులకు నీతి, నిజాయితీ, సేవాభావం, కుటుంబ బంధాల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని వారు పేర్కొన్నారు. అలాగే మన పండుగలు, ఆచారాలు, దేశ సంస్కృతి సంప్రదాయాలు భారతీయ సంస్కృతికి అద్దం పట్టేవని, యువత హిందూ ధర్మం పై అవగాహన పెంచుకొని సనాతన ధర్మాన్ని భారత దేశ సంస్కృతిని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తి పాటలు, భజనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు హిందూ బంధువులందరికీ ఆకట్టుకున్నాయి. పుర ప్రముఖులు, స్థానిక ప్రజలు, ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సమితి నిర్వాహకులను అభినందించారు. చివరగా దేశం, ధర్మం, సమాజ శ్రేయస్సు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షులు గందె గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయవేదంత సముద్రాల శఠ కోపాచార్యులు, విశిష్ట అతిథిగా గూడా నరసింహ మూర్తి, ప్రధాన వక్త గా రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ వరంగల్ విభాగ కార్యవాహ గద్దె రమేష్ పాల్గొని మార్గ దర్శనం చేశారు. ఈ హిందూ సమ్మేళనం విజయవంతం కావడానికి విశిష్ట సేవలు అందించి అన్ని విధాలుగా సహకరించిన 28 వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ దంపతులకు అలాగే నగర పుర ప్రముఖులకు, కార్యకర్తలకు, ఆర్థిక సహాయం అందించిన దాతలకు ఈ సందర్భంగా జమదగ్ని హిందూ సమ్మేళన అధ్యక్షులు గందె గోవిందరాజులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# తెలంగాణలో బీజేపీకి ఓటు అడిగే హక్కే లేదు

- మహిళా రిజర్వేషన్ బిల్లు కాదు.. డిలిమిటేషన్ బిల్లు
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో, డిలిమిటేషన్ ప్రక్రియ
- 2029 ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు కుట్ర
- హనుమకొండ డిసిసి అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో బీజేపీ కూటమి తీసుకొస్తున్న బిల్లులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఎంపీలకు ముందస్తు సమాచారం లేకుండా, సరైన చర్చకు అవకాశం ఇవ్వకుండా హడావిడిగా ప్రవేశపెట్టడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు, ముఖ్యంగా ఇండియా కూటమి, ఏకతాటిపైకి వచ్చి బీజేపీ తీరును తిప్పికొడుతున్నాయని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, 2023లోనే అన్ని పార్టీల సమ్మతితో బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేశారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేసిందని, కానీ బీజేపీ ప్రభుత్వం 'జనగణన' 'డిలిమిటేషన్' పేర్లతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఇది నిజంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అయితే 2024 కే అమలు చేయాలి కానీ అమలు చేయకుండా వాయిదా వేయడం వెనుక బీజేపీ రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయి" అని ఎంపీ స్పష్టం చేశారు. ఇదే సందర్భంగా 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వందలాది బిల్లులు ఆమోదం పొందేలా చేసినప్పటికీ, మహిళా రిజర్వేషన్ బిల్లు ఎందుకు అమలు కాలేదో దేశ ప్రజలు ఆలోచించాలని కడియం కావ్య అన్నారు. 100 బిల్లులు పాస్ చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఈ ఒక్క కీలకమైన బిల్లును అమలు చేయడంలో ఎందుకు వెనుకంజ వేసింది" అని నిలదీశారు. డిలిమిటేషన్ అంశంపై ఎంపీ డా.కడియం కావ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముసుగులో డిలిమిటేషన్ ప్రక్రియ ద్వారా రాజకీయ లాభాలు పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రస్తావిస్తూ, కుటుంబ నియంత్రణ పాటించి అభివృద్ధికి తోడ్పడిన సౌత్ రాష్ట్రాలను శిక్షించేలా డిలిమిటేషన్ చేయడం సరికాదన్నారు. దేశ జీడీపీలో గణనీయమైన వాటా ఇస్తున్న దక్షిణాదిని కేంద్రం చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రాజకీయ శక్తులు బీజేపీకి లొంగిపోతూ, దక్షిణాది ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో పార్టీలు అతీతంగా అన్ని దక్షిణాది రాష్ట్రాలు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే శక్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "డిలిమిటేషన్ పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలి... రాజ్యాంగాన్ని, సమాఖ్య స్ఫూర్తిని కాపాడుకోవాలి" అని కడియం కావ్య స్పష్టం చేశారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ మహిళా సాధికారత విషయంలో కాంగ్రెస్ పార్టీ చరిత్రే సాక్ష్యమని పేర్కొంటూ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లోకి తీసుకువచ్చారని, తరువాత పి.వి. నరసింహారావు కాలంలో వాటిని మరింత బలోపేతం చేశారని వివరించారు. ఇక పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన తెలంగాణ పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై స్పీకర్‌ను కలిసి రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ విషయం పై స్పందించకపోవడం దురదృష్టకరమని, తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులపై బీజేపీ నాయకులు మౌనం ఎందుకు పాటిస్తున్నారని ప్రశ్నించారు "బీజేపీ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మకూడదు. మహిళా రిజర్వేషన్ పేరుతో రాజకీయ లాభాలు పొందాలనే కుట్రను గుర్తించాలి. తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇ.వి శ్రీనివాస్ రావును పరామర్శించిన వరంగల్ ఎంపీ

**మహా వరంగల్ బ్యూరో:** రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి శ్రీనివాస్ రావు సోదరులు ఇ.వి సతీష్ కుమార్ ఇటీవల మరణించగా, వారి దశదినకర్మ కార్యక్రమం నేడు ఎన్.వి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య సతీష్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఇ.వి శ్రీనివాస్ రావు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ డిసిసి అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

